794) భూపాళం

ప॥ నీయాధీనము లింతే నిఖిలప్రపంచమును। మాయాకృతము నీవు మానుమంటే మానదా॥

చ॥ నీకు నరుహంబైన నిండినయీమనసు। కాకువిషయాలపాలుగా నరుహమా।
చేకొని నీవు పెరరేచినయీచైతన్యము।పైకొని అకర్మములపాలు సేయదగునా॥

చ॥ అంచల నీవంతర్యామివైనయీదేహము। పంచేంద్రియముల కొప్పనసేతురా।
యెంచగ నీకుక్షిలోన నెత్తిన యీజన్మము। కొంచెపుభోగములకు గురిసేయవలెనా॥

చ॥ శ్రీవేంకటేశ నీకు జక్కినయీదాస్యము। యీవల సంసారమున కియ్యవలెనా।
దేవుడవు నీవేయని తెలిపితి విదే మాకు। జీవులము మమ్ము నిక చిమ్మిరేచనేటికి॥